



# బాక్సింగ్ పోటీల్లో డీపీఎస్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

ధర్మసాగర్, డిసెంబరు 9: బాక్సింగ్ పోటీలలో పెద్దపెండ్యాల ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు గోల్డ్‌మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ మంజు పిళ్లై శుక్రవారం తెలిపారు. హైదరాబాద్‌లో ఈనెల 4.నుంచి ఎనిమిది వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలలో డీపీఎస్ స్కూల్‌కు చెందిన ఇంటర్ విద్యార్థి జార్జ్ అండర్ 19 బాక్సింగ్ విభాగంలో పాల్గొని ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో గెలుపొంది గోల్డ్ మెడల్‌ను సాధించి జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. అండర్ 17 విభాగంలో 9వ తరగతి విద్యార్థి ఎం.సంకీర్త్ బాక్సింగ్ పోటీలలో పాల్గొని ద్వితీయ స్థానం గెలిచి వెండి పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థులను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఫిజికల్ డైరెక్టర్, టీచర్లు అభినందించారు.